నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 9 ఫిబ్రవరి 2024


## ఆయిల్ ఫామ్ పంటలను.. ప్రోత్సహించాలి

– జిల్లా కలెక్టర్ రాజర్షిషా




వివరాలు 2లో


# ప్రతిభకు... లింగభేదం లేదు

– జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభమైన గీతం వార్షిక విద్యార్థి ఉత్సవం 'ప్రమాణ'

– ఉపాసన కామినేని



పటాన్‌చెరు మేజర్ న్యూస్ ; ప్రతిభ గొప్పగా మాట్లాడుతుంది. అది బాహ్యమైన వాటి కంటే చాలా ముఖ్యమైనది. ఒక మహిళగా నేను నా సామర్థ్యాలతో శక్తివంతంగా భావిస్తున్నాను' అని అపోలో ఆస్పత్రుల సామాజిక సేవ (సీఎస్ఆర్) ఉపాధ్యక్షురాలు ఉపాసన కామినేని కొణిదెల అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో ప్రతియేటా నిర్వహించే మూడు రోజుల సాంకేతిక, సాంస్కృతిక (టెక్నో, కల్చరల్ ఫెస్ట్) పండుగను ఫిబ్రవరి 8న ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.


వివరాలు 2లో





## సైబర్ నేరగాళ్ల పట్ల... అప్రమత్తంగా ఉండాలి

: సిపి అనురాధ

- రుణ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి.
- తప్పులు చేయిస్తారు అకౌంట్ నుండి డబ్బులు దొచేస్తారు.
- పెట్టుబడులు పెడుతామంటు ఫేస్ బుక్ ద్వారా ఆకర్షిస్తారు.
- భీమా కంపెనీ ల పేరిట మోసాలు.
- మెసేజ్ రాగానే ఆశపడి మోసపోరాదు.


వివరాలు 5లో




## అక్రమ ఇసుక రవాణా

### టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

– ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు




వివరాలు 2లో


## కలెక్టర్ రాజర్షి షా ఆకస్మిక తనిఖీ




వివరాలు 6లో


## ఏడుపాయలలో మాఘ... స్నానాలు ఏర్పాట్లు పూర్తి

- మాఘ స్నానాలకు ఏడుపాయల ముస్తాబు
- మాఘ అమావాస్యకు ఏర్పాట్లు పూర్తి.
- లక్ష మంది భక్తులు వస్తారని అంచనా


వివరాలు 3లో




## ఆయిల్ పామ్ పంటలను ప్రోత్సహించాలి

### -జిల్లా కలెక్టర్ రాజర్షిషా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లాలోని వెల్దుర్తి మండలం హకీంపేట, ఉప్పు లింగాపూర్ గ్రామాల్లో గురువారం ఆయిల్ పామ్ పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతుల ఆలోచన చేయాలన్నారు. రైతులకు దీర్ఘకాలం లాభాలు తెచ్చిపెట్టే ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించేలా అధికారులు కృషి చేయాలన్నారు.మంచి దిగు బడితో పాటు లాభాలను కూడా ఆయిల్ పామ్ పంట ద్వారా అర్జించ వచ్చున్నారు.ఆయిల్ పామ్ సాగు కై ప్రభుత్వం అనేక రకాల సబ్సిడీలను, ప్రోత్సకాలను అందిస్తుందని తెలిపారు. సాగు ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందని ,ఆయిల్ పామ్ వేసిన రైతులతో మాట్లాడారు.ఎంత పెట్టుబడి అయింది,? ఆయిల్ పామ్ పంటకు వచ్చే తెగుళ్లు ఏమిటి? ఆయిల్ ఫామ్ మొక్కకి మొక్కకి మధ్య ఎంత దూరం లో మొక్కలు నాటాలి అని రైతులతో మాట్లాడారు.ఆయిల్ ఫామ్ పంటలలో ఉండే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ సాగు కి అనువైన నెలలు ఉన్నాయని ఆసక్తి గల రైతులు సంబంధిత ఉద్యాన శాఖ అధికారి /ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ /ఏవో దగ్గర దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు కై రాయితీ రూ .50918 ఎకరానికి అందిస్తుంది. పంట మార్పిడి లో భాగం గా ఆయిల్ పామ్ సాగు చేస్తూ అధిక లాభాలు పొందాలని రైతులను ప్రోత్సహించారు.రైతులు ఎకరానికి మొక్కలకు చెల్లించావలిసినది రూ 1140/-.ఆయిల్ పామ్ సాగు కి నీళ్లు నిలవని ఎర్ర నెలలు ,నల్ల రేగడి భములు అనువైనవి ..ఒక ఎకరానికి 8-10 టన్నుల దిగుబడి పొందవచ్చాన్నరు. సరైన యాజమాన్యం సాగు పద్ధతులు పాటించి ఎకరానికి రూ 1 లక్ష అదాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి శ్రీ డి .నర్సయ్య ,జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ,క్లస్టర్ లెవెల్ ఉద్యాన అధికారులు ,ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ మరియు సిబ్బంది ,మండల వ్యవసాయ అధికారులు , ఎంపీడీఓ ,మండల ప్రత్యేక అధికారి,మండల రెవిన్యూ అధికారి పాల్గొన్నారు.

## ప్రతిభకు... లింగభేదం లేదు



మొదటిపేజీ తరువాయి...

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ... ఆడ, మగ అనే లింగ భేదం లేకుండా, విశేషమైన విజయాల కోసం కృషిచేయాలని, తమ అత్యుత్తమ ప్రదర్శనకు తమను తాము సన్నద్ధం చేసుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ ప్రారంభోత్సవంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న విశాఖ ఇండస్ట్రీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గడ్డం వంశీకృష్ణ తన స్వీయ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. వ్యక్తులకు అందుబాటులో ఉన్న అపరిమితమైన అవకాశాలను ఎత్తిచూపారు. హద్దులను అధిగమించి ఆయా వ్యక్తుల అభిరుచులు, ఆసక్తులను అనుగుణంగా జీవితంలో రాణించాలని హితవు పలికారు. ఎలక్ట్రికల్, మేనేజ్మెంట్ నేపథ్యం ఉన్న తాను







సౌరశక్తి రంగంలో ఉన్న అభిరుచితో సౌర పైకప్పును రూపొందించి, మేథో హక్కు (పేటెంట్) పొందానని, అలాగే ఎలక్ట్రికల్ వాహనాల రంగంలో ఉన్న ఆసక్తిమేరకు ఓ ఎలక్ట్రికల్ బైక్ ను రూపొందించిన మనదేశంలో ఆరు పేటెంట్లు పొందినట్టు చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శా, ప్రమాణ- 2024 అధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి.త్రినాధరావు, స్టూడెంట్ లైఫ్ అధికారులు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నమూనా ఐక్యరాజ్య సమితి శిక్షణ కార్యశాల, ఆర్కిటెక్చర్ నమూనాల ప్రదర్శన, బ్యాండ్ల పోటీ, ట్రెజర్ హంట్, సంగీతం, నృత్య ప్రదర్శనలతో సహా అనేక ఆకర్షణీయమైన కార్యక్రమాలతో గీతం విద్యార్థులు ప్రమాణ ఫెస్టు పన్నెలద్దారు. ఈ పండుగతో పాటు సంప్రదాయ వస్త్రధారణ దినోత్సవాన్ని కూడా విద్యార్థులు నిర్వహించారు. సీతాకోక చిలుకల్లా కలియ తిరుగుతున్న విద్యార్థులతో గీతం ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది. ప్రమాణ-2024 అన్ని హద్దుల దాటిన ప్రతిభా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, సృజనాత్మకత, ఆవిష్కరణ, కలుపుకుపోయే వేడుకగా కొనసాగుతోంది.

## ఇసుక అక్రమ రవాణాపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

### - ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు

గజ్వేల్, మేజర్ న్యూస్; ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపింగ్ చేస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే గురువారం సాయంత్రం సమయంలో ప్రజ్ఞాపూర్ గ్రామ శివారులోని హైదరాబాద్ రోడ్ లో ఖీఖి 36ఖీం 4536 నెంబర్ గల లారీ డ్రైవర్ అక్రమంగా ఇసుక తరలిస్తూ ప్రజ్ఞాపూర్ లో డంపు చేస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బందితో కలిసి వెళ్లి వారిని పట్టుకొని గజ్వేల్ పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట





వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



## మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ రాయికోడ్ పార్టీ శ్రేణులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బుధవారం మాజీ ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా చంటిక్రాంతికిరణ్ వారికి పలు సూచనలు చేస్తూ, వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతిగ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన పథకాలను,చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి,అధిష్టానం నిర్ణయించిన పార్టీ అభ్యర్థి ని గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్,టోపాల రాములు,దిగంబర్,శివ,శివశంకర్, నర్సింలు,ప్రశాంత్,విజేందర్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీ

## దుర్వినియోగం కేసులో అరెస్టు

### మూడు కోట్ల విలువైన రేషన్ సరుకులను అమ్ముకున్నట్లు ఫిర్యాదు

తూప్రాన్: మేజర్ న్యూస్. తూప్రాన్ లోని పౌర సరఫరాల గోదాములో బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయంలో ప్రజా పంపిణీకి సంబంధించిన మూడు కోట్ల విలువైన సరుకులను కాజేసినట్లు అందిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చింతల నాగేష్ ను గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు. తూప్రాన్ లోని పౌర సరఫరాల గోదాంలో 2019 నుండి 2023 వరకు పనిచేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగేష్ సుమారు మూడు కోట్ల విలువచేసే రేషన్ బియ్యం, చక్కెర, సన్న బియ్యం, గోనె సంచులు మొదలగు సరుకులను దుర్వినియోగం చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి డి హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగేష్ ను అరెస్టు చేసి కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

## గావ్ చలో ఘర్ చలో కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సంగారెడ్డి మండలంలోని తాళ్ళ పల్లి గ్రామంలో బీజేపీ తలపెట్టిన గావ్ చలో ఘర్ చలో కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు గారు పాల్గొని గ్రామంలోని దేవాలయాలను సందర్శించి గ్రామ ప్రజలను, కీ ఓటర్స్ ను కలిసి వారి ఇంట్లో కూర్చొని చాయ్ తాగి, పొలంలో నాట్లు వేస్తున్న కూలీలతో కలిసి వారితో సంభాషిస్తూ, వారి మంచి చెడ్డలు అడిగి తెలుసుకున్నారు. పొలంలో దిగి వారితో పాటూ కలిసి వరి నాట్లు వేశారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు మన రాష్టానికి అందిస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ నిధి, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధాన మంత్రి ముద్ర యోజన, డిజిటల్ ఇండియా, ఉచిత బియ్యం పంపిణీ ఉచిత గ్యాస్ పంపిణీ మొదలగు పథకాలను ప్రజలకు వివరించారు. నరేంద్ర మోదీ గారు మన దేశానికి ఎన్నో రకాల సేవలను నిస్వార్థంగా అందిస్తున్నారని తాళ్ళ పల్లి గ్రామ ప్రజలకు వివరిస్తూ మూడో సారి మన మోదీ సారును గెలిపించాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి మండల అధ్యక్షులు పాపన్న, బీజేవైఎం మండల అధ్యక్షులు సాయి తేజ, సోషల్ మీడియా ఇంచార్జ్ గుర్రం అజయ్, బీజేవైఎం జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ ప్రమోద్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు సూర్య నాయక్, బూత్ అధ్యక్షులు ఆంజనేయులు , బీజేపీ వార్డు మెంబర్ మణికంఠ, వెంకన్న, సత్తన్న, శ్రీధర్, దత్తు గౌడ్, వెంకటేశం, సత్యనారాయణ మరియు పీఎంఆర్ యువసేన అధ్యక్షులు కర్చర్ల హరీష్ కుమార్, రాగం అనిల్, గుణాకర్, చిన్న, నల్ల సాయి కిరణ్, తాలెల్మ రాము, వెంకట్, సోమశంకర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## జోనల్ కమిషన్ కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ మర్యాదపూరకనగా కలిసి రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ హిందూ స్మశానవాటికలో అభివృద్ధి పనుల కొరకు ఇంకా మిగిలి ఉన్న పనులు అనగా ముఖ ద్వారా,వెయిటింగ్ హాల్,షెడ్లు,శివ,కాటికాపరి విగ్రహం,నాయి బ్రాహ్మణ,రజక సంఘం వారికీ రూంలు,సీసీ రోడ్,బోర్ వెల్,గేట్,వాల్ పెయింటింగ్,ఎలక్ట్రికల్ బర్నింగ్ ప్లాటుఫామ్,నార్మల్ ప్లాటుఫామ్,సీసీ రోడ్ పనుల కొరకు నిధులు మంజూరు చెయ్యమని వినత పత్రం ఇచ్చిన రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.

## అక్షర ప్లానెట్ స్కూలు వద్ద బీఎస్పి నాయకుల ధర్నా





తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణ పరిధిలోని అక్షర ప్లానెట్ స్కూల్ లో జరిగిన ఆరేళ్ల పాప పై స్కూలు టీచరు అత్యాచారం జరిపిన సంఘటనను నిరసిస్తూ గురువారం బహుజన సమాజ్ పార్టీ నాయకులు స్కూలు వద్ద ఆందోళన చేపట్టారు. దీనికి పై గుట్టు చప్పుడు కాకుండా పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసిన విషయాలను గోప్యంగా ఉంచడం శోచనీయమని జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు కానుగుల రమణాకర్ పేర్కొన్నారు. అక్షర ప్లానెట్ స్కూల్ అనుమతిని వెంటనే రద్దు చేయాలని ఆయన ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు స్కూలుకువచ్చే పిల్లలకు రక్షణ కల్పించడంలో స్కూలు యాజమాన్యం పూర్తిగా విఫలమైందని తెలిపారు. స్కూలు పర్మిషన్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల విద్యాధికారి బుచ్యా నాయక్ కు ఫిర్యాదు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జులు కేతోజి వినోద్, కొండనోల్ల నరేష్ . మండల కమిటీ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొమ్ము చంద్రం, కార్యదర్శి బుగ్గ స్వామి, కుమార్, స్వామి, సాయి మొదలగువారు పాల్గొన్నారు.

## ఏడుపాయలలో మాఘ స్నానాలు ఏర్పాట్లు పూర్తి

- మాఘ స్నానాలకు ఏడుపాయల ముస్తాబు
- మాఘ అమావాస్యకు ఏర్పాట్లు పూర్తి.
- లక్ష మంది భక్తులు వస్తారని అంచనా



పాపన్నపేట మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో మాఘా అమావాస్య కు జరిగే జాతర కోసం ఏడుపాయల పాలకవర్గం, సంబంధిత సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. ఏడుపాయలలో మాఘ అమావాస్య సందర్భంగా జరిగే జాతరకు సుమారు లక్ష మంది వరకు భక్తులు హాజరవుతారని పాలకవర్గం అంచన వేస్తుంది. మాఘ అమావాస్యకు ఏడుపాయల లో పుణ్యస్నానాలు చేయడానికి తెలంగాణ, మహారాష్ట్ర ,కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. మాఘ అమావాస్యకు మంజీరా నదిలో పుణ్యస్నానాలు చేస్తే పుణ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం, ముఖ్యంగా మానీజీ రా నది ఏడుపాయల ప్రాంతంలో ఏడుపాయలుగా చీలి ప్రవహిస్తుంది, అంతేకాకుండా మంజీరా పాయల మధ్యలో వన దుర్గ భవాని మాత స్వయంభుగా వెలయడం మూలంగా ఇక్కడ స్నానాలు చేస్తే పాపాలు తొలగిపోతాయి అన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతేకాకుండా మహారాష్ట్రలోని బాల్ఘాట్ కొండల నుండి సుమారు 700 కిలోమీటర్ల మేర మంజీరా నది ప్రవహిస్తూ మార్గమధ్యంలో అడవులను చెట్టు చేమలను దాటుకుంటూ రావడం మూలంగా ఎన్నో వనమూలికలు నది నీటిలో కలుస్తాయని వీటివల్ల ఏలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న దూరం అవుతాయి అన్నది భక్తులలో ప్రబలి ఉన్న నమ్మకం. అందుకే మాగా అమావాస్య రోజు సుదూర ప్రాంతాల నుండి వ్యాయా ప్రయాసలకు ఓర్చి మంజీరా నీటిలో మాఘ స్నానాలు ఆచరించి అమ్మవారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. అయితే మాగా స్నానాల కోసం సుమారు లక్షమంది వరకు భక్తులు ఏడుపాయలకు రానున్న దృశ్య వారికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టడానికి ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఈవో మోహన్ రెడ్డి పాలకవర్గ సభ్యులు సిబ్బంది తగిన ఏర్పాటు చేశారు. ఏడుపాయల ఆలయం, చెక్ డాం, ఘనపూర్ ఆనకట్ట ప్రాంతాలలో భక్తులు స్నానాలు చేయడానికి షవర్లు ఏర్పాట్ల తో పాటు మహిళలు దుస్తులు మార్చుకోవడానికి సైతం ఏర్పాటు చేశారు, ఇక ఆలయం ముందు భక్తుల కోసం విఐపి క్యూ లైన్ తో పాటు సాధారణ క్యూ లైన్ ఏర్పాటు చేశారు. ఇక ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో రానుండ డం మూలంగా పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేశారు. నాగసాన్పల్లి వైపు నుండి వచ్చే ప్రయాణికుల కోసం చెల్మెల కుంట వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేయగా పోతన్ శెట్టిపల్లి వైపు నుండి వచ్చే భక్తుల కోసం రెండో బ్రిడ్జి వైపు పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఏడుపాయల లో ఎలాంటి సంఘటన చోటు చేసుకోకుండా సుమారు 200 మంది పోలీసులతో ప్రతిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టారు. ఇక భక్తుల స్నానాలకు అవసరమయ్యే నీటి కోసం ఇటీవల సింగూర్ ప్రాజెక్టు నుండి గణపురానకట్టకు నీటిని సైతం వదిలారు. ఏది ఏమైనా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తల ఎత్తి కుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## రేగోడు మండల నూతన ప్రెస్ టీమ్ కార్యవర్గం ఏర్పాటు

- అధ్యక్షులు గా గోవింద్
- ప్రధాన కార్యదర్శిగా వడ్ల సంతోష్ కుమార్
- ఉపాధ్యక్షులు గా శుభాష్ గౌడ్, కమ్మరి సంతోష్ కుమార్



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: రేగోడు మండల ప్రెస్ టీమ్ నూతన కార్యవర్గాన్ని మెజార్టీ సభ్యులందరు కలిసి ఏకగ్రీవంగా నూతన కమిటీని మండల కేంద్రమైన రేగోడు లోని బ్రహ్మంగారి మఠం వద్ద గురువారం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. రేగోడు మండల ప్రెస్ టీమ్ అధ్యక్షునిగా గోవింద్ జైన్, గౌరవ అధ్యక్షులు గా గున్న ప్రభాకర్ గుప్తా ,ఉప అధ్యక్షులు సుభాష్ గౌడ్, కమ్మరి సంతోష్ కుమార్ ,ప్రధాన కార్యదర్శిగా వడ్ల సంతోష్ కుమార్ ,సమాచార కార్యదర్శిగా రమేష్ నాయక్ ,కోశాధికారి గా షాహేద్ అలీ,సహాయ కార్యదర్శులుగా భాస్కర్ రెడ్డి,రాజు సలహాదారులు రాధకిషన్, సంతోష్ రావు,కార్యనిర్వాహకులు రాజు, సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ప్రెస్ టీమ్ అధ్యక్షులు గోవింద్ జైన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రేగోడ్ మండల ప్రెస్ టీమ్ అధ్యక్షునిగా 21 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రెస్ మిత్రులందరికి ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ టీమ్ సభ్యులు సంగమేశ్వర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## మైనంపల్లి రాకతోనే జంకుతున్న
# బిఆర్ఎస్ పార్టీ నాయకులు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గత 20 ఏళ్ల నుంచి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గుండా రాజకీయం చేస్తున్నారని ఆయన చెప్పిందే వేదం అన్నట్లుగా ప్రతిపక్షాలను సైతం బెదిరించి డబ్బులు ఇచ్చి పార్టీలో చేర్పించుకుంటున్న నీచమైన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ గురువారం రోజున విలేకరులతో మాట్లాడుతూ మండిపడ్డారు. చిల్లర గాల్లే బిఆర్ఎస్ నాయకులని ఎద్దేవ చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉండి ఒక్కసారి అధికారం కూలిపోవడంతో బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అధికారం కోసం అరట పడుతున్నారని అన్నారు. సిద్దిపేటకు మైనంపల్లి హనుమంతరావు వస్తే బి ఆర్ ఎస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మీ హయాంలో భార్యలకు పదవులు ఇస్తే అ స్థానంలో వారి భర్తలు పెత్తనం చెలాయించలేదా అని అన్నారు. మున్సిపల్ చైర్మన్ మంజుల , భర్త రాజనర్సు. సిద్దిపేట వ్యవసాయ కమిటీ చైర్మన్ విజిత ,భర్త మచ్చ వేణుగోపాల్ రెడ్డి పెత్తనం ఎందుకు చలాయించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే సోనియాగాంధీ దేవత అని చెప్పి కల్వకుంట్ల కుటుంబం మొత్తం పోయి ఆమె కాళ్ళు మొక్కారని అది గుర్తు చేసుకోవాలని అన్నారు. కెసిఆర్ కు సీఎం పదవి రావడం సోనియాగాంధీ వేసిన బిక్షేనని అన్నారు. బి అర్ ఎస్ చేస్తున్న రాజకీయాలు సిద్దిపేట ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కూడా తగిన గుణపాఠం తప్పదని అన్నారు. మీ నాయకుడు హరీష్ రావు పై ఉన్న మాటలు చెప్తే మీరు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని అన్నారు. ఆయనపై చేసినవి ఉన్న మాటలే అన్నారని విమర్శించలేదని అది గుర్తుంచుకోవాలని అన్నారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని రేవంత్ పై మరోసారి వ్యాఖ్యలు చేసే సిద్దిపేటలో బట్టలు ఊడదీసి కొడతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీది సున్నితమైన సంస్కారం అని మీలాగా రౌడి ల్లాగ రెచ్చిపోమని మొన్న బాల్క సుమన్ ను చూస్తే మీ పార్టీ ఎలాంటిదో అందరికీ తెలిసిపోయిందని అన్నారు. ఓసారి విమర్శించేముందు మీ నోరు అదుపులో పెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలపై ఇష్టానుసారంగా మాట్లాడితే ఇక ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పేట శంకర్ యువజన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్. నిశంత్ గౌడ్.నాజ్జు.ఇమ్రాన్. గోపాల్ కృష్ణారెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మునిపల్లి : మండలంలోని అంతారం ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. డీఈవోగా నీరజ్ , ఎంఈఓగా అభిలాష్ కాంప్లెక్స్ హెచ్ఎంగా అరవింద్, హెచ్ఎం గా గా శరత్ కుమార్, ఉపాధ్యాయులుగా జయశ్రీ , అర్చన, గీతాంజలి, అర్చన, అక్షిత, శ్రావణి, సందీప్, మానస, అరుణ్ కుమార్, రిషి తదితరులు వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజ్, రమేష్, సుజాత , ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన అంకుమ్ పేట లావణ్య భర్త ప్రమాదవశాత్తు ఇటీవల మరణించినదున వారి భార్య లావణ్య కు మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ ప్రవేశ పెట్టిన పార్టీ సభ్యత్వం 2 లక్షల రూపాయల చెక్కు ను గురువారం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పథకం ఏ రాజకీయ పార్టీలో లేదు అన్నారు మన పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పార్టీలోని ఏ కార్యకర్త అయిన ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు ఈ పథకం ద్వారా మన నియోజకవర్గంలో అనేకమంది కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి గ్రామ ఉపసర్పంచ్ సాయిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బొల్లారంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహణం





జిన్నారం మేజర్ న్యూస్:సీఎం రేవంత్ రెడ్డి పై బీ.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం రోజు బొల్లారం మున్సిపాలిటీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి అధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్దం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నీతి నిజాయితీగ ఉన్న వ్యక్తి అని, అబద్ధాలు ఆడరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా ఒకరిని దూషించలేదని రండ వ్యవహారం అంటూ సంబోధించారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాల్లో అప్పటి ప్రతిపక్షాల నాయకులను 150 సార్లు రండ అని పలు సందర్భాల్లో వ్యాక్యానించాడని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్'ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ , చంద్రయ్య , మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమణయ్య, పరుశురాం, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , రాజ్ గోపాల్ , మాజీ ఎం.పీ.టీ.సీ రాజు , శ్రీకాంత్ రెడ్డి , జె.జె సింగ్ , దిననాథ్ , చంద్రశేఖర్, రాజారామ్, నరేందర్, కుమార్ , శేఖర్ , శంకర్, రాజు, నర్సింహా , ధర్మ రావు , నాగరాజు, శ్రీను, రాజు , సత్యనారాయణ, దిగంబర్ , వెంకట్ , సతీష్ , బషీర్ , శివ , సందీప్ , శైలేష్ , ఆటో యూనియన్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదవ రోజు కొనసాగిన పాదయాత్ర



సంగారెడ్డి ఫమేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణం నుంచి శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయం వరకు రఘు గురుస్వామి ఆధ్వర్యంలో పాదయాత్ర బుధవారం ఐదవ రోజు కొనసాగింది. ఇప్పటివరకు 185 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్నట్లు రఘు గురుస్వామి చెప్పారు. మరో రెండు రోజుల్లో శ్రీశైలం చేరుకొని మల్లికార్జున స్వామిని దర్శించుకుంటామని ఆయన వివరించారు.

# సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల
# సందర్భంగా క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే







నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రతినిత్యం వ్యాయామంతో పాటు క్రీడలు ఆడాలని తద్వారా మానసిక శారీరక వికాసాన్ని దోహదపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి అన్నారు బుధవారం బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్ర రమేష్ చౌహన్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని తహసిల్ గ్రౌండ్ లో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి 285వ వేడుకల సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నా,ఖేడ్ డీఎస్పీ డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ళ.సుధాకర్ రెడ్డి నిర్వాహకులు బంజారా సేవాలాల్ సంఘువ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహన్ మరియు సంఘం బాధ్యులు క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ కమిటీ లక్ష్మణ్ మరియు జైపాల్ రమేష్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు మంజూరు

- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ.
- ఐదు మండలాల్లో సిసి రోడ్లకు నిధుల మంజూరుకు కృషిచేసిన ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు మంజూరయ్యాయని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. సిద్దిపేటలో ఆయన గురువారం రోజున విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈజీఎస్ నిధుల కింద రూపాయలు కోటి రూపాయలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తానని చెప్పారని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గ్రామాలను అభివృద్ధి చేసిన దాఖలాలు లేవనీ అన్నారు. సిద్దిపేట పట్టణంలో మెయిన్ రోడ్లు తప్ప అభివృద్ధి కూడా చేయలేదని అన్నారు. సిద్దిపేట పట్టణంలో చాలా వార్డుల్లో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరిట తవ్వి అలాగే వదిలేశారని అన్నారు. సిద్దిపేట పట్టణంలో సిసి రోడ్లు నిర్మాణం చేసుకునేందుకు సీఎం రేవంత్ దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరు కృషి చేస్తానని అన్నారు. కోటి రూపాయలలో చిన్నకొడూర్ మండలం లోని అల్లీపూర్ కు 10 లక్షల రూపాయలు. సిద్దిపేట రూరల్ మండలంలోని తోర్నాలకు 12 లక్షల రూపాయలు. చిన్న గుండవెల్లికు 13 లక్షల రూపాయలు. సీతారంపల్లికు 14.50 లక్షలు. ఇరుకోడు కు 7.50 లక్షల రూపాయలు. సిద్దిపేట అర్బన్ మండలంలోని తడ్కపల్లికు 13 లక్షల రూపాయలు. నారాయణరావుపేటకు 12 లక్షలు. నంగునూర్ మండల కేంద్రానికి 20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి కలిముద్దీన్ రాజ్ నరేందర్ మెరుగు రాజు రాజుబహదూర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# సమాజ భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి




కోహెడ మేజర్ న్యూస్ :వింజపల్లి గ్రామంలో స్థానిక పెరుకాలగడ్డ పాఠశాల అభివృద్ధి పనులను సందర్శనకై గ్రామ పెద్దలు రావడం జరిగింది.గ్రామంలోని పెద్దల సహకారంతో పాఠశాల ప్రహరీ గోడ,పాఠశాల మరమ్మతులు, గేటు నిర్మాణం, సైన్ బోర్డులు, అన్నిటినీ ఏర్పాటు చేయడంలో గ్రామ పెద్దలు ముందుకు వచ్చి పనులు చేయిస్తున్నారు.పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కి, ఉపాధ్యాయులకు మరింత ప్రోత్సహించడం కోసం ప్రేరణగా ఉంటున్నారు.రాష్ట్ర స్థాయి గుర్తింపు నకు ధీటుగా ఐడిని భౌతిక వసతులు మరింత కల్పించడం కోసం ఉపాధ్యాయుడు రవివర్మ రాష్ట్ర స్థాయి గుర్తింపుకు వచ్చిన 10 వేల రూపాయలు కూడా పాఠశాలకు వినియోగించారు.జిల్లా లోనే ఆదర్శ పాఠశాల గా తయారుచేయడం తన లక్ష్యంగా భావించారు శ్రీ.డి రవివర్మ.సమాజ భాగస్వామ్యం తోనే పాఠశాల వసతులు అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు మనేందర్ రెడ్డి ప్రతి జెండా పండుగకు విద్యార్థుల కు బహుమతులు ప్రధానం చేస్తారు.ప్రతిభ చూపిన పిల్లలకు వారు బహుమతులు అందజేశారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల... అప్రమత్తంగా ఉండాలి

## : సిపి అనురాధ

- రుణ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి.
- తప్పులు చేయిస్తారు అకౌంట్ నుండి డబ్బులు దొచేస్తారు.
- పెట్టుబడులు పెడుతామంటు ఫేస్ బుక్ ద్వారా ఆకర్షిస్తారు.
- భీమా కంపెనీ ల పేరిట మోసాలు.
- మెసేజ్ రాగానే ఆశపడి మోసపోరాదు.




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోన్ యాప్,, లాటరి, పార్ట్ టైమ్ జాబ్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పాన్ కార్డ్ అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్, పేర్లతో సైబర్ మోసాలు, మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని సిపి అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. గూగుల్లో సెర్చ్ చేసి ఆన్లైన్ ట్రాన్సక్షన్ చేయరాదని,ఆన్లైన్లో యాప్ ల గురించి వెతకి డబ్బులు పంపించి మోసపోరాదని అన్నారు. మోసపోయినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తక్షణమే కాల్ చేయాలని సూచించారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 17,54,050/- లక్షల రూపాయలు ఫ్రీజ్ చేయడం జరిగిందని అన్నారు.త్వరలో విడతలవారీగా సంబంధిత బాధితుల అకౌంట్లో, బ్యాంకుల ద్వారా జమవుతాయని చెప్పారు. సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. మొబైల్స్ ఫోన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, మీతోనే తప్పు చేయిస్తారు, మీ అకౌంట్ లోని డబ్బులు దోచేస్తారని అన్నారు. రాజకీయ నేతల హీరోల ఫోటోలతో ఆన్లైన్ ఓటింగ్ పేరుతో , పెట్టుబడులు పెడతామంటూ ఫేస్బుక్ ద్వారా ఆకర్షిస్తారని , ప్రేమ చిత్రాలను సోషల్ మీడియాలో పెడతామంటూ బ్లాక్మెయిల్ చేస్తారని, అనధికార లింకులను నొక్కితే మీ ఫోన్ హ్యాకర్ కంట్రోకు వెళుతుందాని అన్నారు. భీమా కంపెనీల పేరుట మోసాలు , ఈ ఫైలింగ్ - ఇన్కమ్ టాక్స్ రిఫండ్ పేరిట మోసాలు, విదేశాల నుంచి మాట్లాడుతున్నట్లు సృష్టించి వాట్సప్ వేదికగా సైబర్ మోసాలు అవుతున్నట్లు చెప్పారు. లక్కీ డ్రాలో ఎంపికైనట్లు ఎర వేసి , ఈ కామర్స్ ఫ్రాడ్, ఇంపెర్సొనసేషన్- చీటింగ్ ఫ్రాడ్, ఫేక్ ఆర్డర్స్, ట్రేడింగ్ ఫ్రాడ్, సైబర్ స్టాకింగ్ (సెక్స్టోరేషన్) ఫ్రాడ్, అడ్వర్టైజ్మెంట్ పోర్టల్ ఫ్రాడ్ , సెల్ టవర్ ఇన్స్టాలేషన్ ఫ్రాడ్, చైల్డ్ ఫోనోగ్రఫీ మాట్రిమోనిల్ ఫ్రాడ్ వంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బాధితునికి గుర్తుతెలియని సైబర్ నేరగాడు ఫోన్ చేసి. ఇండియన్ బుల్స్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ ను మాట్లాడుచున్నాను ధని లోన్ ఐదు లక్షల రూపాయలు మంజూరు అయిందని దానికి సంబంధించిన ప్రాసెస్ అప్రూవల్ గురించి జిఎస్టి డబ్బులు కడితే అకౌంట్ లోకి వేస్తామని చెప్పగానే అది నమ్మిన సదరు బాధితుడు సైబర్ నేరగాడు పంపించిన నెంబర్ కు ఫోన్ పే ద్వారా 57,992/- రూపాయలు పంపించాడనీ, తదుపరి లోన్ గురించి ఆ నెంబర్కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చిందనీ, అనుమానం వచ్చిన సదరు బాధితుడు జాతీయ సైబర్ సెల్ నెంబర్ 1930 ఫోన్ చేసి వివరాలు తెలిపి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బాధితుడికి తెలియని సైబర్ నేరగాడు ఫోన్ చేసి ఎస్బిఐ క్రెడిట్ డెబిట్ కార్డ్ ఎగ్జిక్యూటివ్ ను మాట్లాడుచున్నాను మీ క్రెడిట్ కార్డు డబ్బులు ఇంక్రీజ్ చేస్తామని చెప్పగానే అది నమ్మిన బాధితుడు అతడు పంపించిన లింకు ఓపెన్ చేసి ఓటీపీ నెంబర్ అందులో పొందుపరచగానే బాధితుడి అకౌంట్లో నుండి 23,720/- రూపాయలు డెబిట్ అయినాయనీ, అనుమానం వచ్చిన సదరు బాధితుడు లింకును ఓపెన్ చేయగా బ్లాక్ చేసి ఉంది వెంటనే జాతీయ సైబర్ సెల్ నెంబర్ 1930 ఫోన్ చేసి వివరాలు తెలిపి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# పోలీస్ అధికారులకు... సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పోలీసు శిక్షణలో భాగంగా సిపి అనురాధ ఆదేశానుసారం గురువారం రోజున నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఫైరింగ్ ప్రాక్టీస్ రేంజ్ లో పోలీస్ అధికారులకు 9 ఎం ఎం పిస్టల్, రివాల్వర్, ఎస్ ఎల్ ఆర్ వెపన్స్ తో ఫైరింగ్ చేశారు. అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాసరావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, గజ్వేల్ ఎసిపి రమేష్, సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, జిల్లాలో ఉన్న సీఐలు, ఎస్సైలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, ఫైరింగ్ ప్రాక్టీసు లో పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది ఎస్ఎల్ఆర్ తో ఫైర్ చేయడం జరిగింది. ఫైరింగ్ చేస్తున్న అధికారుల సిబ్బంది యొక్క ఫైరింగ్ విధానాన్ని ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శిక్షణ ద్వారా అధికారులకు సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్పింపబడుతుందని దీంతో పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలు కలుగుతుందన్నారు. సమీపం నుంచి ప్రత్యర్థిని ఎదుర్కోవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం, వ్యూహంగా మారి తలపడడం, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాల గురించి పోలీసులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, ధరణి కుమార్, అర్ఎస్ఐలు, కార్తీక్, రంజిత్, రోహిత్, సాయి చరణ్,లు ఫైరింగ్ ప్రాక్టీస్ లో అధికారులకు సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు సూచనలు చేస్తూ ఫైరింగ్ ప్రాక్టీస్ విజయవంతంగా పూర్తి చేశారు.

# అరుణాచలంలో సంగారెడ్డి భక్తుల పూజలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి కి చెందిన శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో అరుణాచల క్షేత్రంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యాపీఠం వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి భక్తుల చేత శివ పంచాక్షరి నామాన్ని జపింపజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నుండి వెళ్లిన 1152 మంది భక్తులతో గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

# జిన్నారం సీఐగా సుధీర్ కుమార్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం సిఐ గా సుధీర్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ వేణుకుమార్ వీఆర్ కు బదిలీ కావడంతో ఆ స్థానంలో సుధీర్ కుమార్ ని నియమించారు. ఈ సందర్భంగా సిఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్య కలాపాలపై ప్రత్యేక దృష్టిసాదిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక, మట్టి అక్రమ రవాణాకు సంబంధించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న ఎల్.పి .జి.సర్వే



మెదక్ మేజర్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజాపాలన సందర్భంగా ప్రజలు సమర్పించిన ధరఖాస్తులలో గ్యాస్ కనెక్షన్ కు సంబందించి అసంపూర్తిగా ఉన్న వివరాలను వెంటనే సేకరించి నిర్ధారిత యాప్ లో పొందు పరచవలసినది గా జిల్లా కలెక్టర్ రాజర్షి షా సర్వే బృందాలను ఆదేశించారు గురువారం జిల్లాలోని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్,నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, తహసీల్ధార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్ల తో ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ అభయహస్తం క్రింద ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటైన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం త్వరలో అమలు చేయాలని . యోచిస్తున్న నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశిలించగా సరైన వివరాలు పేర్కొనలేదని గమనించి తిరిగి అట్టి వివరాలు సేకరించవలసినదిగా ఆదేశిచిందని అన్నారు. ప్రధానంగా దరఖాస్తులో గ్యాస్ ఏజెన్సీ పేరు, కన్స్యూమర్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను ప్రజలు సరిగా పొందుపర్చలేదని అన్నారు.అర్హులైన ఏ ఒక్కరు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచెయుటకు ప్రత్యేక యాప్ ను రూపొందించిందని తెలిపారు. తప్పిదాలను సరిచెయుటకు ఏర్పాటు చేసిన గ్రామ, మునిసిపల్ వార్డు స్థాయి బృందాలు తమకు కేటాయించిన ప్రాంతాలను విస్తృతంగా పర్యటించి వివరాలను సేకరించి ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యాప్ లో వివరాలు ఎలా నమోదు చేయాలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సర్వే బృందాలు ఈ నెల 10 లోగా తప్పిదాలు నమోదు చేసిన దరఖాస్తుదారులను సంప్రదించి సమగ్ర వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా పర్యవేక్షించవలసినదిగా ఎంపిడిఓలు ఎంపీఓలు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్ధార్లకు కలెక్టర్ సూచించారు. ప్రజలు కూడా సర్వే బృందాలకు సహకరించవలసినదిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు సక్రమంగా ఉన్న వాటికి సంబంధించి వాటి ఆమోదం నిమిత్తం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని, సర్వే బృందాలు తమను సంప్రదించలేదని ఇతర దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో పంచాయతీ కార్యదర్శి లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు,వి ఏ ఓ లు,వార్డ్ ఆఫీసర్ లు,రిసోర్స్ పర్సన్ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ రాజర్షి షా ఆకస్మిక తనిఖీ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ;మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం, ప్రజాపాలన దరఖాస్తుల వివరాల సేకరణ సర్వేలను గురువారం ,వెల్దుర్తి మండలం, హకింపెట్,ఉప్పు లింగాపూర్ గ్రామల లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం గ్యాస్ కోసం తప్పుగా నమోదు చేసిన దరఖాస్తు చేసుకున్న వారి యొక్క వివరాలను క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి గ్యాస్ డెలివరీ రిసిప్ట్ లో ఉన్న కన్స్యూమర్ (ఖాతా నెంబర్) పూర్తి వివరాలను సేకరించి స్పష్టమైన సమాచారం ప్రజాపాలన ప్రత్యేక యాప్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు,ఈ నెల 7 నుండి 14 వరకు నిర్వహించే (కొనసాగుతున్న) ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక అధికారులు. గ్రామస్థాయి సిబ్బంది ఆ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశాలు కోసం జరిగే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలి

## : అదనపు కలెక్టర్ రమేష్



మెదక్ మేజర్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణ గురుకులాల లో ఐదవ తరగతి ప్రవేశాల కోసం జరిగే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. స్థానిక అదనపు కలెక్టర్ కార్యాలయంలో నీ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గురువారం గురుకుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ గురుకుల లో 5 వ తరగతి ప్రవేశాల కోసం జరిగే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఈ నెల 11 వ తేదీన ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు జరుగుతుందన్నారు. టిఎస్ఆర్డబ్ల్యూ ,టిటిడబ్ల్యూఆర్, ఎంజెపిబిటిసి డబ్ల్యూఆర్ ,టిఆర్ఈఐ,లలో ఐదవ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా రామాయంపేట , కుల్చారం,తూప్రాన్,తునికి,మెదక్ లో రెండు కేంద్రాలు మొత్తం 6 కేంద్రాలలో 2540 మంది విద్యార్థులు పరీక్ష హాజరవుతున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు .పరీక్ష రాసే విద్యార్థులు సకాలంలో హాజరై పరీక్ష రాయాలని కోరారు. విద్యార్థులు ఎవరైనా ఇంకా హల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోకపోతే వెంటనే దగ్గరలోని మీసేవ /ఇంటర్ నెట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులకు త్రాగునీరు , వసతులు , వైద్య సిబ్బంది ,పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గురుకుల అధికారులు,వరలక్ష్మి,సరళ దేవి,మహేశ్వరి,స్వాతి,విక్రమ్ ,నర్సింహారెడ్డి ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పారిశుద్ధ్య వారోత్సవాలలో అందరూ భాగస్వాములు కావాలి

**– జాతీయ రహదారి ఇరువైపులా ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా డెమోలేషన్ డ్రైవ్ – నేడు గ్రీన్ డే**

## : జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; ఈనెల 7 నుంచి 15 వరకు చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలలో అందరూ భాగస్వాములు అయి తమ గ్రామాలను అభివృద్ధికి బాటలుగా వేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని ముత్తంగి రుద్రారం గ్రామాలలో జరిగిన మహిళ సమాధానం భాగంగా మహిళలకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ముత్తంగి జాతీయ రహదారి నుండి రుద్రారం వరకు రహదారి ఇరువైపులను పోలీస్, ట్రాఫిక్ పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 647 గ్రామపంచాయతీలలో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అలాగే ముత్తంగి స్వీట్ హార్ట్ జాతీయ రహదారి నుంచి రుద్రారం వరకు జాతీయ రహదారి ఇరువైపులా 100 కిట్లు ఉండాల్సి ఉన్నప్పటికీ కొంత అక్రమణలకు గురి కావడంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెప్పారు. ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరలోనే డెమోలేషన్ డ్రైవ్ చేపట్టనున్నట్లు చెప్పారు. నేడు గ్రీన్ డే కార్యక్రమాలు చేపట్టినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సతీష్ రెడ్డి, ప్రత్యేక అధికారులు భాస్కర్, ఎంపీడీవో, ఎంపీఓ హరి శంకర్ గౌడ్, కాజా మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, ఉపేందర్ పంచాయితీ కార్యదర్శులు దయానంద్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్, ఝరాసంఘం మండలాల బీసీ సంఘం నూతన కమిటీ ఏర్పాటు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి మోహన్, జహీరాబాద్ డివిజన్ ఇంచార్జీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయికోడ్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాముని సుదర్శన్ నేత రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాయికోడ్ ఝరాసంగం మండలాల నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రాయికోడ్ మండలం అధ్యక్షులుగా బోయిని శేఖర్, జరాసంఘం మండల అధ్యక్షులుగా సంగమేష్ , ప్రధాన కార్యదర్శిగా కే.సంగమేష్, సిరూర్ గ్రామ అధ్యక్షులుగా శివరాజ్ కుశ్నూర్ అధ్యక్షులుగా నర్సింలు మైబాత్పూర్ అధ్యక్షులుగా వెంకట్ హస్నాబాద్ అధ్యక్షులుగా మేడికుండె గోపాల్, యూసుపూర్ అధ్యక్షులు గా బోయిని గోపాల్ నల్లంపల్లి అధ్యక్షులుగా నరేష్ లను నియమించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జహీరాబాద్ డివిజన్ ఇంచార్జీ శ్రీనివాస్, జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గోపాల్, నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి రాములు, జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మీడియా ఇంచార్జి బాలకృష్ణ మరియు వివిధ మండలాల నాయకులు గ్రామాల నాయకులు యువకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించిన స్పెషల్ ఆఫీసర్ ఏఈ శశి కుమార్



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలో జంమ్గి (కె) గ్రామంలో నెలకొన్న సమస్యలపై,పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు స్పెషల్ ఆఫీసర్ పంచాయతీరాజ్ శాఖ ఏఈ శశికుమార్, పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారం గురించి,పారిశుధ్యం,పరిశుభ్రత గురించి చర్చించడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్స్ కుమార్, విఠల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### కబ్జాల నుండి తన భూములను విడిపించాలని...

# కన్నీటి పర్యంతమైన కాంగ్రెస్ నాయకుడు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పిసిసి మెంబర్ కోరల కృష్ణారెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తన భూమిని ఆక్రమించిన బిషఫ్ ఆసుపత్రి ఎండి రమ జ్యోతితో మాట్లాడేందుకు వెళ్లిన తన పై తన అనుచరులతో విచక్షణారహితంగా రక్తం వచ్చేలా దాడి చేసి, మరల ఇటువైపు వస్తే తల తీసేస్తానన్న లేడీ డాన్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి మెంబర్ కోరల కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా మహంకాళి రెవిన్యూ డివిజన్లోని బాస గూడా తండాలో తనకు 1.20 గుంటల భూమి ఉన్నదని అన్నారు. ఇందులో 10 అడుగుల భూమిని ఆక్రమించేందుకు రమాజ్యోతి స్థానిక పహాడీ షరీఫ్ ఎస్సై మధుసూదన్ అండతో ఏపీలో నీ కాకినాడ ప్రాంతాల నుంచి గుండాలను తెచ్చి సరిహద్దులను మార్చేందుకు గోడను కట్టే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ సమయంలో తాను తన బంధువుతో కలిసి భూమి వద్దకు వెళ్లి ,ఆమెతో మాట్లాడేందుకు ప్రయత్నించానని అన్నారు. వెంటనే ఆమె చుట్టూ ఉన్న అనుచరులు కత్తులు ,గొడ్డళ్లు ,కర్రలతో తనపై, తన బంధువు పైన దాడి చేశారని వాపోయారు. ఈ విషయంపై ఎస్సై మధుసూదన్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, తనపై కసురుకొని ఆసుపత్రికి వెళ్ళమని ఉపదేశించాడన్నారు దీంతో తాను సమీపంలోని డి ఆర్ డి ఎల్ అపోలో ఆసుపత్రికి వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకున్నానని వెల్లడించారు. అనంతరం తాను ఆమె పై ఫిర్యాదు చేయగా, తీసుకోకపోవడంతో పై అధికారులను కలిశానని తెలిపారు. వారి ఆదేశాలతో ఎస్సై ఆమెపై 307 కింద కేసు నమోదు చేసినట్లు తెలిసిందన్నారు. మాజీ రవాణా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన తమ్ముడు అని , రాష్ట్రంలో ఎవరు తనను ఏమీ చేయలేరని అంటున్న ఈ మహిళపై పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈమెకు తొత్తుగా వ్యవహరిస్తున్న ఎస్సైని భేషరతుగా సస్పెండ్ చేసి తనకు న్యాయం చేయాలని రాచకొండ సిపి కి విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై మాజీ మంత్రి కూడా స్పందించి మహిళతో తనకున్న బంధుత్వ వివరాలను బట్టబయలు చేయాలని డిమాండు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణిలోని లోపాలను అడ్డుపెట్టుకొని ఆ పార్టీ నాయకులు తన భూములను ఆక్రమించారని వివరించారు... తనకు మహేశ్వరం మండలం కొంగర కుర్దు గ్రామ రెవెన్యూ పరిధిలో 8 ఎకరాల 24 గుంటల భూమి ఉన్నదని తెలిపారు. ఈ భూమిని తనకు అమ్మిన లక్ష్మయ్య ఇతరులకు కూడా డబుల్ రిజిస్ట్రేషన్ చేసి మోసగించాడన్నారు. ఇందులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నాటి కలెక్టర్ అమోయ్ కుమార్, ఎమ్మార్వో జ్యోతి అండదండలు ఉన్నట్లు తెలిసిందన్నారు. దీని ప్రక్కనే 245 సర్వే నెంబర్ లో తాంద్ర మోహన్ రావు దగ్గర మూడెకరాలు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఈ భూమిని మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తన వియ్యంకుడు సిద్ధి రెడ్డి రాజిరెడ్డి పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని వాపోయారు. ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ,దండే విటల్ ద్వారా శుభాష్ రెడ్డిని ప్రశ్నించగా, మీకు దిక్కున చోట చెప్పుకోమని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడని అన్నారు. సర్వేనెంబర్ 285లో పట్టేదారు ప్రభాకర్ రెడ్డి ,అడవి మల్లయ్య భూమిని నిమ్మ రవీందర్ రెడ్డి అగ్రిమెంట్ చేయించుకోగా ,ఆ భూమి తాను కొన్నానని చెప్పారు. ఇదే భూమిని రవీందర్ రెడ్డి మళ్ళీ సూర్యాపేట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వెంకట నారాయణతో కుమ్మక్కయి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు దీని వెనక మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి హస్తం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసిందని చెప్పారు. ధరణిలోని లోటుపాట్లను ఆసరాగా చేసుకుని కబ్జాలకు పాల్పడుతున్న సదరు వ్యక్తులపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టిన పట్టించుకోలేదని వాపోయారు. కనుక యజమాని అయిన తన భూములను పోలీసులు అధికారుల అండదండలతో కబ్జా చేయాలని చూస్తున్న సదరు వ్యక్తులపై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ నాయకుడినైన తనకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తనకు ప్రాణహాని ఉన్న కారణంగా పోలీసు పెద్దలు కల్పించుకొని రక్షణ కలిగే విధంగా గన్మెన్లను ఏర్పాటు చేసి తన ప్రాణాలను కాపాడాలని చెమర్చిన కళ్ళతో వేడుకున్నారు.

## విటల్వాడీలో సీవరేజ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విటల్ వాడి బస్తీలో దాదాపు50 లక్షలతో జరుగుతున్న నూతన సీవరేజ్ పైపులైను పనులను స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లు గురువారం పరిశీలించారు. ఈ సమయంలో బస్తీ వాసులు పనులలో నాణ్యత లోపిస్తుందని, అధికారులు ,కాంట్రాక్టర్ పర్యవేక్షణ లేకుండానే పనులు జరుగుతున్నాయని కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే జలమండలి జిఎం రామకృష్ణ ,డిప్యూటీ జిఎం సన్యాసిరావు, మేనేజర్ మహేందర్ రెడ్డి ,కాంట్రాక్టర్ కురుమయ్యలను పిలిచి పనుల్లో లోపాలను వివరించారు. వీటిపై స్పందించిన జిఎం కాంట్రాక్టర్ ను మందలించారు. మరోసారి ఫిర్యాదు వస్తే సహించేది లేదని తెలిపారు. మేనేజర్ ప్రతిరోజూ పనులను పరిశీలించాలని తెలిపారు. ప్రజలు సేవరేజ్ లైను పరిమాణాన్ని పెంచాలని సూచించారు. భవిష్యత్తులో జరిగే పరిణామాలను పట్టి మారుస్తానని అప్పటి వరకు జిహెచ్ఎంసి నుంచి శాంక్షన్ అయిన పది అంగుళాల పైపులను మాత్రమే వేయనున్నట్లు తెలిపారు. జిఎం సమాధానాలపై స్పందించిన కార్పొరేటర్... పనులను త్వరగా పూర్తి చేయాలని, నాసిరకం లేకుండా చూడాలని, బస్తీ వాసుల కోరిక మేరకు పైప్ లైన్ పరిమాణాన్ని



పెంచే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుజాత ,హనీష్ ,జగదీష్, అభిషేక్ ,అలీ ,బస్తీ వాసులు నవీన్, వినోద్, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువ క్రీడాకారులను ప్రోత్సహించాలి



ఎల్బినగర్ మేజర్ న్యూస్: యువ క్రీడాకారులను ప్రోత్సహించడం వల్ల మంచి క్రీడాకారులకు భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్కే పురం డివిజన్ అల్కా పురి భవన్ లో గత వారం రోజుల కిత్రం ఎస్సార్ మీడియా వర్క్స్ అధ్వర్యంలో 12వ జాతీయ స్థాయి ఓపెన్ క్యారమ్ టోర్నమెంట్స్ నిర్వహించారు. ఈ పోటీలలో నేషనల్ ఛాంపియన్ కె. శ్రీనివాస్ తో జరిగిన పోటీలో తెలంగాణ రాష్ట్ర క్యారమ్ ఛాంపియన్ యస్. ఆదిత్య ఘన విజయం సాధించారు. గొప్ప విజయాన్ని సాధించిన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి గురువారం వాసవి కాలనీలో క్యారం ఛాంపియన్ ఆదిత్యను అభినందించి, జ్ఞాపికను అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ సుధాకర్ చారి, భరద్వాజ, రామ చంద్రారెడ్డి, రాజగోపాల్, వినయ్, విజయ్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, పగిళ్ల పురుషోత్తం, విప్లవ్, సంతోష్, ప్రభ, రాము తదితరులు పాల్గొన్నారు.

## డా.కేవీ రమణాచారికి అభినందనల వెల్లువ...!

### పుట్టినరోజున తరలి వచ్చిన అభిమానులు



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : రిటైర్ట్ ఐఏఎస్ డా.కేవీరమణాచారి 73వపుట్టినరోజును పురస్కరించుకుని ఆయన స్వగృహం క్యాంప్ ఆఫీసుకు ఆయన అభిమానలు, కళాసంస్థల ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరై డాకేవీకి శుభాకాంక్షలు తెలిపారు.,మిమిక్రీ ఆర్టిస్టు ఎం.రాజేంద్రకుమార్ రాజా డా.కేవీ ఆనందనిలయానికి 18వేలు విరాళంగా ఇచ్చిరు.ఇప్పటివరకు రూ.50వేలు అందించారు.మొత్తం 1లక్షరూపాచాల విరాళాన్ని అందించనున్నట్లు ఆయన తెలిపారు.కవి రామకృష్ణచంద్రమౌళి రూ.5వేలు విరాళాన్ని ఆనందనిలయానికి అందించారు.కళాకారులు పద్యాలు,పాటలు,అభినందనలతో ,సంగీతంతో ,కవిత్వంతో డా.కేవీ దంపతులను కీర్తించారు.ప్రజాకవి అందెశ్రీ హాజరై అభినంద నలుతెలిపారు.పాలపర్తి సంధ్యారాని,జర్నలిస్టులు తంగె ళ్ళపల్లి,రమణ, సతీశ్,నర్సింహారావు,మోహన్రెడ్డిలు హాజరయ్యారు.,హైదరాబాద్ ఆకాశవాణి డైరెక్టర్ ఉదయశంకర్,భారత వికాసపరిషత్ –సాధన నరసింహాచార్యులు, నాగరాజు,సదాశివారెడ్డి,కథక్ అంజిబాబు,కిన్నెర రఘురాం ,కూచిపూ డినాట్యగురువు రమణిసిద్ధి,ఇందిర పరాశరం, పద్మజ నాగబాల సురేశ్బాబు ,పార్ధసారథి,సజని వల్లభనేని.ప్రతాప్కుమార్ రాహుల్, నరేంద్రాచారి బాలానగర్ కార్పొరేటర్,కే.క్రిష్ణమాచారి,డబ్బింగ్ ఆర్టిస్టు రాజు,ఘంగా మనోహర్రెడ్డి, బడేసాహెబ్,సీహెచ్ రాణి,సుధీర్,గిరి,డాక్టర్ సావిత్రి, సాయితదితరులు హాజరయ్యారు .పండ్లు,పూలు, బోకేలు,శాలువాలు, పూలదం డలు,గిఫ్టులు అందించి అభిమానులు డా.కేవీ దంపతులను ప్రశంసలతో ముంచెత్తారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశీర్వాదం తీసుకున్న వలవల నాయుడు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వలవల నాయుడు జన్మదిన పురస్కరించుకొని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వలవాల నాయుడుకు శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా సైతం ఆయన ను సత్కరించారు.

## ప్రేమ్ కుమార్ మృతి.. నివాళి అర్పించిన పరమేశ్వర్ రెడ్డి



కాప్రా డివిజన్ సాయి నగర్ కు చెందిన కుమార్ అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి , కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,అజీద్ ,విట్టల్ ,పవన్ ,శివ భౌతికకాయనికి నివాళి అర్పించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రేమ్ కుమార్ మృతి వారి కుటుంబాని కి తీరని లోటన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ప్రేమ్ కుమార్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

## : సిపి అనురాధ



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జవహర్ నవోదయ విద్యాలయ ఎచీ - చీఎ ప్రవేశ పరీక్ష (ఎంట్రెన్స్ ఎగ్జామ్) సిద్దిపేట జిల్లాలో ఉన్న (07) కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సిపి అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. ఈ నెల10 నాడు ఉదయం 8.00 నుండి సాయంత్రం 4:00 గం: వరకు అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష జరుగు సమయములో పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. పోలీస్ అధికారులు ఇబ్బంది పరీక్ష సమయంలో పెట్రోలింగ్ చేయలని, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్ష సమయానికి గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎటువంటి మానసిక ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రాలు సెంట్ మేరీస్ విద్యానికేతన్ ప్రజ్ఞాపూర్, సెంట్ జోసెఫ్ గర్ల్స్ హై స్కూల్ గజ్వేల్, తెలంగాణ మోడల్ స్కూల్ సంగాపూర్ రోడ్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్, గవర్నమెంట్ హై స్కూల్ బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్, జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ ప్రజ్ఞాపూర్, జవహర్ నవోదయ విద్యాలయం వర్గల్ లలో పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు.

# బిఆర్ఎస్ దమనఖాండను ఎదిరించడానికే మైనంపల్లి సిద్దిపేటకు రాక

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్
- సోషల్ మీడియా సిద్దిపేట ఇన్చార్జి సుదీర్ రెడ్డి



గజ్వేల్, మేజర్ న్యూస్; గత పదేళ్లుగా సిద్దిపేట జిల్లాలో మీరు చేసిన దండయాత్ర అరాచకాలను దౌర్జన్యాలను ఎదిరించడానికే కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సిద్దిపేటకు వచ్చారని యువజన కాంగ్రెస్ రాష్ట మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్, సోషల్ మీడియా సిద్దిపేట ఇన్చార్జి కే.సుదీర్ రెడ్డి వెల్లడించాడు. టిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అరాచకాలు నియంతృత్వం బానిస బతుకుల నుంచి విముక్తి పొందటానికి టిఆర్ఎస్ నుండి బయటికి వచ్చిందని అన్నారు. మైనంపల్లి హనుమంతరావు బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు మంచోడు ఇప్పుడు మాత్రం ఉద్యమ ద్రోహి ఇది వారి మానసిక జబ్బుకు అద్దం పడుతుందన్నారు. గజ్వేల్ లో ఉద్యమ ద్రోహులు ఎవరో ప్రజలకు చాలా స్పష్టంగా తెలుసని, గజ్వేల్లో ఉద్యమం కోసం మొదటి జెండా పట్టుకొని సొంత పెన్షన్ డబ్బులు పెట్టి ఉద్యమాన్ని ముందుకు నడిపించిన ఒంటేరు నారాయణరెడ్డికి మోసం చేసిన చరిత్ర మీ పార్టీదన్నారు. గజ్వేల్ లో ఒక నాయకుడు తన చైర్మన్ పదవి కోసం తన సొంత పార్టీలోని ఎంతోమంది నాయకులను అణగదొక్కి భయపెట్టించే అగ్ర నాయకుల కాళ్లు మొక్కే వాళ్లు కూడా ఈరోజు హనుమంతరావును విమర్శిస్తున్నారన్నారు. మీ గత చరిత్ర తెలుసుకోవాలని, మీ పార్టీ అధికారంలో రానప్పుడు ఇప్పుడు మీ ఆస్తులు మీ అంతస్తులు ఎలా పెరిగాయో ప్రజలకు అందరికీ తెలుసన్నారు. అది మీరు గత పది సంవత్సరాలుగా మీరు చేసిన అరాచకాలను దౌర్జన్యాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. మరీ ముఖ్యంగా చెప్పాలంటే గత పది సంవత్సరాలుగా గజ్వేల్ నియోజకవర్గంలో సిద్దిపేట నాయకులు చేసిన దండయాత్రను గుర్తుచేసుకొని వాళ్ళు భయపడి ఈరోజు హనుమంతరావును సిద్దిపేటకు దండ యాత్ర అని భయపడి విమర్శిస్తున్నారన్నారు. మైనంపల్లి హనుమంతరావు సిద్దిపేటకు వస్తూనే ఉంటాడని, మీ దమనకాండను అంతం అయ్యే వరకు వస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా సిద్దిపేట ఇన్చార్జి కే.సుదీర్ రెడ్డి, అందిపుర్ బాల గౌడ్, శ్రీగిరిపల్లి గణేష్, మొహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయం

బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం.. బిజెపి సీనియర్ నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ జైపాల్ రెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని బిజెపి సీనియర్ నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ జైపాల్ రెడ్డి అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయనను మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కోణం విఠల్ తదితరులు శాలువాలతో సన్మానించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్వర్యంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని.. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్యకర్తలు నాయకులు వివరించాలని పేర్కొన్నారు.. ప్రధానమంత్రి మోడీ భారత దేశపు గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని వివరించారు.. బడుగు బలహీన పేద వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని.. వాటిని ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపొందేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపి గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. నాయకులు బండల శ్రావణ్ కుమార్.. అనిల్ విజయ్ కుమార్.. సుభాష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రుల వద్దకు చేర్చిన

## : సిద్దిపేట జిల్లా బాలల పరిరక్షణ విభాగం

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నెల రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ నుంచి తప్పిపోయిన ఇద్దరు బాలురులను (వయసు 8 సం. మరియు 12 సం.) గుర్తించి వారికి కొండపాకలోని బాలల సంరక్షణ కేంద్రంలో తాత్కాలిక వసతి కల్పించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి గురువారం రోజున విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాలల సంక్షేమ సమితి పిల్లల యొక్క పూర్తి వివరాలను తెలుసుకొని ఆ రాష్ట్ర అధికారులతో మాట్లాడి పిల్లలను డి సి పి యు సిబ్బందితో అంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాలకు సురక్షితంగా చేర్చడం జరిగిందని చెప్పారు.




# పండరీపూర్ దిండి పాదయాత్రలో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని గురువారం నాగలిగిద్ద నుండి పండరీపూర్ వరకు అంబాదాసు మహారాజు ఆధ్వర్యంలో జరుగుతున్న దిండి మహా పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారు మాట్లాడుతూ క్షేమంగా వెళ్లి పాండురంగని దర్శనం చేసుకుని మన నియోజకవర్గనీ శాశ్యామలంగా ఉండాలని కోరుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట అంజిరెడ్డి నాగిశెట్టి ఉత్తంరావు అశోక్ ఠాకుర్ సునీల్ పాటిల్ శ్రీకాంత్ ర్యకల గోపాల్ కిరణ్ రావు పాటిల్ అశోక్ రెడ్డి సంతోష్ కుమార్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా బాల బాలికల

- సబ్ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికలు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : 33వ సబ్ జూనియర్ చాంపియన్షిప్ పోటీలు ఈనెల 16 నుండి 19 వరకు సూర్యపేట్ జిల్లాలో మల్లారెడ్డి గూడెం లో జరుగనున్నాయి, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా కబడ్డీ జట్ల ఎంపికలను ఈ నెల 10 నాడు సిద్దిపేట మిని స్టేడియం గ్రౌండ్ లో ఉదయం 10 గం,, నుండి ఎంపికలను నిర్వహించడం జరుగుతుందనీ, ఈ ఎంపికలలో పాల్గొను క్రిడాకారులు ఆధార్ కార్డు, బోనాఫైడ్, పాస్ ఫోటోతో పాటు 50రు,,లు రిజిస్ట్రేషన్ ఫీజు చెలించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ ఇందులో పాల్గొను క్రిడాకారులు బాలురు, బాలికలు 55 కిలోల లోపు ఉండాలి,16సంవత్సరాల లోపు (19/03/2008 తర్వాత జన్మించినవారై ఉండాలి.) అని సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్, కోశాధికారి కుంట సత్యం, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు గురువారం రోజున పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. పూర్తి వివరాలకు: శ్రీకాంత్ -9550849409, మహేష్:88857 28286 సంప్రదించాలని సూచించారు.

# డోలనారోహణ కార్యక్రమంలో పాల్గొని చిన్నోడిని ఆశీర్వదించిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని శివమ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన మున్నూరు లాస్య - శరత్ దంపతుల కుమారుడు లక్షిత్ యొక్క తొట్టెల కార్యక్రమంలో పాల్గొని మాస్టర్ లక్షిత్ ను ఆశీర్వదించిన సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులి మామిడి రాజు గారు. ఇట్టి కార్యక్రమంలో ఉషాకిరణ్ యూత్ సభ్యులు మున్నూరు జగదీశ్వర్, సురేష్, యమ్ శ్రవణ్, సత్యం, మునిపల్లి రమేష్, నల్ల సాయి కిరణ్, సోమ శంకర్, మొదలగు వారు పాల్గొన్నారు.